క్లుప్తంగా

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



కొత్తకోటలో జరుగుతున్న షటిల్ పోటీలు

రావికమతం : కొత్తకోట గ్రామంలో శ్రీసిద్ధివినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం అయ్యాయి. వినాయక నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. పలు మండలాల నుంచి 22 మంది క్రీడా కారులు హాజరు కాగా లీగ్‌కమ్ నాకౌంట్ పద్ధతిలో పోటీలను ఏర్పాటు చేశారు. ముగ్గురు విజేతలను ఎంపిక చేసి బహుమతులందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

మాడుగుల మండలాధ్యక్షుడు రాజారామ్‌కు సన్మానం



రాజారామ్‌ను సత్కరిస్తున్న ఎంపీటీసీ అప్పారావు, అప్పలనాయుడు, రాజు

మాడుగుల: నూతనంగా వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడిగా నియమితులైన తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్‌ను ఆదివారం జేడీపేటలో సత్యవరం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజారామ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు రానున్న ఎన్నికల్లో మండలంలో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ తలారి అప్పారావు, గొకేడ అప్పలనాయుడు, నాయకులు శనివాడ వెంకటరమణ, జనపరెడ్డి అప్పారావు, కాళ్ల రాజు, చల్లా వరహాలునాయుడు, గోకేడ ఈశ్వరరావు, ఎడ్ల మహేష్, గెంజి గోపాలకృష్ణ, చల్లా బుజ్జి, పెంటకోట చిన్నంనాయుడు, జాజుల ఈశ్వరరావు, వాలేటి దేముడు, యలమంచిలి రమణ పాల్గొన్నారు.

ఎం. కోడూరులో నూతన పింఛన్ల పంపిణీ



నూతన పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్ సంజీవిరావు

మాడుగుల రూరల్: కొత్తగా మంజూరైన పింఛన్లను ఆదివారం ఎం. కోడూరు సచివాలయంలో సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు పంపిణీ చేశారు. గ్రామంలో ఏడుగురికి కొత్త పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కోరుకొండ జగదీశ్వరావు, నాయకులు చింతా వెంకట నారాయణమూర్తి, లింగన్న, పడాల అప్పలనర్సయ్య, అప్పలనాయుడు పాల్గొన్నారు.

చలో స్టీల్‌ప్లాంట్ పోస్టర్ విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు, పార్టీ నాయకులు

నర్సీపట్నం: స్టీల్ ప్లాంట్ ముఖద్వారం కూర్మన్నపాలెం వద్ద ఈ నెల 5న జరగనున్న చలో స్టీల్‌ప్లాంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అడిగర్ల రాజు కోరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో చలో స్టీల్‌ప్లాంట్ వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు పార్టీ ఆధ్వర్యంలో బైకు యాత్ర గత నెల 20న ప్రారంభించామన్నారు. తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేందుకు విద్యార్థులు, యువజనులు, కార్మికులు, ఉద్యోగులు కలిసి రావాలన్నారు. రాష్ట్రానికి విభజన హామీలు రైల్వే జోన్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అమలు చేయకుండా కేంద్రం అన్యాయం చేసిందన్నారు. ఎం.రమణ, అర్జున్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భక్తుల కల్పవల్లి.. నల్లకొండమ్మ తల్లి

- తాండవ రిజర్వాయరు గట్టు దిగువన వెలసిన అమ్మవారు
- రేపు ఘనంగా పండగ నిర్వహించేందుకు ఏర్పాట్లు



అమ్మవారి ఆలయానికి వెళ్లే ప్రధాన ద్వారం



తాండవలో కొండ కింద నల్లకొండమ్మ తల్లి ఆలయం

నాతవరం: భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నల్లకొండమ్మ తల్లి భాసిల్లుతోంది. తాండవ రిజర్వాయరు గట్టు దిగువ ప్రాంతంలో వెలసిన అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. నాతవరం, గొలుగొండ, కొయ్యూరు మండలాలకు చెందిన 30 గ్రామాల ప్రజలు అమ్మవారిని గ్రామదేవతగా పూజిస్తారు. తాండవ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో నల్లకొండమ్మ తల్లిని నిర్లక్ష్యం చేయడంతో పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ ప్రాంతానికి చెందిన వృద్ధులు అమ్మవారిని దర్శించుకుని పనులు పునః ప్రారంభించాలని సూచించడంతో ఆ ప్రకారం తాండవ పనులు చేపట్టగా, ఆటంకాలు లేకుండా నిర్మాణం సాగిందని చెబుతున్నారు. మొదట్లో అమ్మవారి ఆలయం తాండవ నది ఒడ్డున కొండపై వేపచెట్టు నీడలో కమ్మల గుడిసెలో ఉండేది. అక్కడే అమ్మవారి పండగ జరుపుకునేవారు. ఒక రోజు గ్రామంలో పూజారి అమ్మవారు కలలోకి వచ్చి కొండపై తన వద్దకు రావడానికి భక్తులు ఇబ్బంది పడుతున్నారని, కొండ దిగువన ఆలయం నిర్మించాలని చెప్పారని ప్రతీతి. పూజారి చెప్పిన మాట ప్రకారం గ్రామస్తులంతా ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఇరు గ్రామాల మధ్య స్థల సమస్య రావడంతో మరుసటి రోజున మళ్లీ అమ్మవారు పూజారి కలలోకి వచ్చి కొండపై తానున్న ప్రదేశంలో నిలబడి రాగి చెంబు కిందకు విసిరితే, అది ఎక్కడ పడితే అదే చోట ఆలయం నిర్మించాలని చెప్పిందట. ఆ ప్రకారం ఆలయం నిర్మించి ఏటా అక్టోబరులో అమ్మవారి పండగను ఘనంగా నిర్వహిస్తుంటారు.

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

తాండవ రిజర్వాయరు నిర్మాణ సమయంలో అమ్మవారి ఆలయాన్ని మరొక ప్రాంతానికి మార్పు చేసేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవడంతో ఇదంతా అమ్మవారి మహిమగా భయపడి ఆలయం జోలికి వెళ్లలేదు. ఉమ్మడి విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల నలుమూలలు నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి ఏటా వస్తుంటారు. ఈ పండగ రోజున నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి అదనంగా బస్సులు నడుపుతుంటారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ముందుగా నర్సీపట్నం రూరల్ సీఐ రమణయ్య, నాతవరం ఇన్‌చార్జి ఎస్‌ఐ రామారావు బందోబస్తు ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.

పట్టణంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి

వార్డు పర్యటనలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



బంగారమ్మపాలెం వార్డు ప్రజలతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: పట్టణంలో అన్ని వార్డుల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. వార్డు పర్యటనల్లో భాగంగా పీఎస్‌పేట, బంగారమ్మపాలెం గ్రామాల్లో 16, 17, 18, 19 వార్డుల్లో ఆదివారం ఆయన పర్యటించారు. వీధుల్లో తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అంతర్గత సీసీరోడ్లు, కాలువలు నిర్మించడంతోపాటు ఏటిగట్టును పటిష్టం చేయాలని రైతులు కోరారు. ఇంటింటా కుళాయి పనులు వేగంగా పూర్తి చేయాలని పంచాయతీ అధికారులను ధర్మశ్రీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోడవరం పట్టణంలో అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లినప్పుడు వచ్చిన సమస్యలను చాలా మేరకు పరిష్కరించామన్నారు. పీఎస్‌పేట, బంగారమ్మపాలెంలో ప్రధాన సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమీక్షించారు. ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు పుత్రేవు శ్యామ్ ప్రసాద్, యడ్ల లక్ష్మి, వార్డు మెంబర్లు మండల రామకృష్ణ, బొడ్డపాటి కోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, హార్డింజ్ రెస్ట్ హౌస్ చైర్మన్ దండుపాటి సన్యాశిరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు దన్నిన వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి సభ్యత్వం



మాట్లాడుతున్న సహాయ కార్మికాధికారి సూర్యనారాయణ

మాడుగుల: భవన నిర్మాణ కార్మికుడు సచివాలయం లేదా సీఎస్‌సీల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మికాధికారి పి. సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక మోదమాంబ కనకదుర్గ భవన నిర్మాణ కార్మికులతో ఆయన మాట్లాడారు ప్రధానమంత్రి శ్రమ యోగా కార్డులు ఉన్నవారికి పింఛన్ అందుతుందన్నారు. సభ్యత్వం ఉన్నవారికి ప్రభుత్వ రాయితీలు అందుతాయన్నా రు. సంఘ అధ్యక్షుడు దార్ల నాగేశ్వరరావు, సంఘ సభ్యులు జి.రమేష్, జి. తాతారావు, సింహాద్రి పాల్గొన్నారు.

రేపటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

మాడుగుల రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలు ఈ నెల 30వ తేదీ వరకు సచివాలయ పరిధిలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.ఎస్.ఎల్.వి. మీనాకుమారి తెలిపారు. ఈ నెల 3న జాలంపల్లి, 4న ఎం కోడూరు, 5న సాగరం, 6న వి.వి.అగ్రహారం, 7న అవురువాడ, 9న పోతనపూడి అగ్రహారం, 10న వీరనారాయణం, 11న కింతలి వల్లాపురం, 12న తాటిపర్తి, 13న లోవ పొన్నవోలు, 16న సత్యవరం, 17న శంకరం, 18న పొంగలిపాక, 19న మాడుగుల-1, 20న ముకుందపురం, 21న ఎం.కోటపాడు, 25న ఒమ్మలి, 26న మాడుగుల -3, 27న డి.గొటివాడ, 28న జె.డి.పేట, 30వ తేదీన కె.జె.పురంలో ఈ శిబిరాలు ఉంటాయన్నారు. కె.జె.పురం, కింతలి, వడ్డాది పీహెచ్‌సీల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సారథ్యంలో రోగులను పరీక్షిస్తారన్నారు.

ఘనంగా పసలమ్మ పండగ



గ్రామస్తులతో పాల్గొన్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు: పసలమ్మ పండగను ఆదివారం కె.కోటపాడులో ఘనంగా నిర్వహించారు. సతకం పట్టు వద్ద పూజలు నిర్వహించారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ పాల్గొన్నారు.

స్వచ్ఛత.. మన బాధ్యత



డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు



తెనుగుపూడిలో మొక్కలు నాటుతున్న పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ



బోయిలకింతాడలో శ్రమదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బాబూరావు



ర్యాలీ చేస్తున్న యువకులు



తామరంలో పరిసరాల శుభ్రతలో పాల్గొన్న హరిబాబు, తదితరులు



రోలుగుంటలో రోడ్లు ఊడ్చుతున్న దృశ్యం



కేజేపురంలో పరిశుభ్రం చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో అధ్యాపకులు, విద్యార్థులు పరిశుభ్రం చేసి, మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ డా.ఎస్.రాజు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.కె.రావు, ఎం.కృష్ణారావు పాల్గొన్నారు. వాకర్స్ క్లబ్ సభ్యులు స్టేడియ పరిసరాలను పరిశుభ్రం చేశారు. క్లబ్ ప్రతినిధులు ప్రసాద్, అడిగర్ల వరహాలనాయుడు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో భాగస్వాములు కావాలి

దేవరాపల్లి: పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ కోరారు. తెనుగుపూడిలో ఆమె మొక్కలు నాటారు. ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు, కిల్లాన శ్రీనివాసరావు, సలాది కొండలరావు, దాసరి గోవిందరావు పాల్గొన్నారు.

బోయిలకింతాడలో...

బోయిలకింతాడలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ బూరె బాబూరావు, అధికారులు, వలంటీర్లు అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం చెత్తా చెదారాలను తొలగించారు. పంచాయతీ కార్యదర్శి జామి అప్పారావు, మండల వ్యవసాయశాఖ సలహా సంఘం చైర్మన్ అన్నం రామునాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు: రొంగలినాయుడుపాలెంలో సర్పంచ్ పైల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కింతాడ సచివాలయంలో ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, పంచాయతీ కార్యదర్శి అనురాధ పరిశుభ్రతా పనులను చేపట్టారు. కె.కోటపాడు కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి, ఎంపీడీవో శచీదేవి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, మండల ఇంజనీర్ బాలాజీ అప్పారావు, ఎంఈవో డీవీడీ మూర్తి, సత్యనారాయణ, పశువైద్యాధికారి సీహెచ్‌వైనాయుడు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ఎం. కోడూరులో చెత్తా చెదారాలను సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు సారథ్యంలో తొలగించారు. హోమియోపతి ఆస్పత్రి వద్ద మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి కోరుకొండ జగదీశ్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేశ్, నాయకులు పడాల అప్పలనాయుడు, వెంకటరమణమూర్తి, అప్పలనర్సయ్య, కలిమి గోసన్న, కోన అప్పలనాయుడు పాల్గొన్నారు.

రావికమతం: టి.అర్జాపురంలో ఉపాధ్యాయుడు సతీష్, యువకులు రహదారికి ఇరువైపులా గ్రామంలో పిచ్చిమొక్కలను ఏరివేశారు. ర్యాలీ నిర్వహించారు.

మాకవరపాలెం : మండలంలోని తామరం, మాకవరపాలెం, తదితర గ్రామాల్లో పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో చెత్తను శుభ్రం చేశారు. తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు, పంచాయతీ కార్యదర్శులు సుదర్శనరావు, బాలదొర పాల్గొన్నారు. తామరం అవంతి ఇంజినీరింగ్ కళాశాల పరిసరాలను ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు శుభ్రం చేశారు. ఏవో దానియల్‌రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోలుగుంట: స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా రోలుగుంటలో పంచాయతీ కార్యదర్శి రవికిరణ్, పారిశుధ్య కార్మికులు, వలంటీర్లతో కలిసి రోడ్లను పరిశుభ్రం చేశారు. జె.నాయుడుపాలెంలో సర్పంచ్ బగుడు వెంకటరమణ కూలీలతో కలసి బండారు వారి చెరువుకు వెళ్లే కాలువకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించారు. కొమరవోలులో సర్పంచ్ గొర్లె రమణమ్మ, కొవ్వూరు సర్పంచ్ కాంతమ్మ చేశారు.

మాడుగుల: కేజేపురం, మాడుగుల, ఒమ్మలి గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రామధర్మజ, పార్టీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కేజేపురం సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యాన్ని చాటి చెప్పాలి

సీనియర్ ఓటర్లకు ఘన సత్కారం



వృద్ధులను సత్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు అప్పలనర్స , ఎంఈవో అమృత్‌కుమార్



వృద్ధ ఓటర్లను సన్మానించిన దృశ్యం



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ అప్పారావు



అప్పలరాజుపురంలో వెంకటలక్ష్మిని సన్మానిస్తున్న పూర్వ వీసీ ముత్యాలునాయుడు



వృద్ధ ఓటర్లను సన్మానిస్తున్న ఏవో సూర్యనారాయణ, తహసీల్దార్ అన్నాజీరావు



మాకవరపాలెంలో వృద్ధులను సత్కరిస్తున్న ఎంపీపీ,



వృద్ధులను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ

నాతవరం: 80 ఏళ్లు దాటిన ఓటర్లను సత్కరించుకోవడం ఆనందాయకమని జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స అన్నారు. స్థానిక సచివాలయం వద్ద ఆదివారం ఎంఈవో తాడి అమృత్ కుమార్, వీఆర్వో బొత్సా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృద్ధులకు పుష్పగుచ్ఛాలు, పండ్లు, స్వీట్లు అందించి ఘనంగా సత్కరించారు. సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు చెక్కా జోగిరాజు, బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడు లక్కోజు విక్రమ్ వీఆర్వో బొత్సా శ్రీను, వైఎస్సార్‌సీపీ నాతవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు శెట్టి లచ్చబాబు, విద్యా కమిటీ హైస్కూల్ మాజీ చైర్మన్ రెడ్డి వరహాలబాబు పాల్గొన్నారు.

నర్సీపట్నం : ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం సీనియర్ ఓటర్లను ఆర్డీవో కార్యాలయ ఏవో సూర్యనారాయణ, తహసీల్దార్ అన్నాజీరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధ ఓటర్లకు ఎన్నికల కమిషన్ సముచిత స్థానం కల్పించిందన్నారు. ఎలక్షన్ డీటీ సుధావాణి, ఆర్ఐ వెంకటలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్‌రావు, వీఆర్వో విలియం పాల్గొన్నారు.

150 మంది వృద్ధులకు దుస్తుల పంపిణీ

నాతవరం: సమాజంలో పేద వృద్ధులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మాజీ సర్పంచ్ విశ్రాంత ఉపాధ్యాయుడు కొండ్రు అప్పారావు అన్నారు. శృంగవరం అంబేడ్కర్ వీధిలో వృద్ధులు దినోత్సవం నిర్వహించారు. పేద వృద్ధులను సత్కరించి 150 మందికి దుస్తులు పంపిణీ చేశారు. వారికి అన్నసమారాధన జరిపారు.

వృద్ధులకు సత్కారం

మాకవరపాలెం: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆదివారం ఘన సన్మానం చేశారు. వృద్ధులను సత్కరించిన వారిలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ భద్రాచలం, తహసీల్దార్ ప్రసాద్ ఉన్నారు.

రోలుగుంట: వృద్ధాశ్రమాలు నిర్వహించే భాగ్యం పూర్వజన్మ సుకృతం అని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కొవ్వూరులో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వాహకుడు రాజారావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, సర్పంచ్ కాంతమ్మ మాట్లాడుతూ వృద్ధాశ్రమం నిర్వహణ ఎంతో బాధ్యత, కష్టంతో కూడుకున్నదన్నారు. అనంతరం 80 ఏళ్లు నిండిన వృద్ధులను ఘనంగా సత్కరించారు. ఆశ్రమం నిర్వహిస్తున్న రాజారావును అభినందించి తమవంతుగా సహకరిస్తామన్నారు.

అప్పలరాజుపురంలో

మాడుగుల రూరల్: చీడికాడ మండలం అప్పలరాజుపురం లలితాదేవి వృద్ధాశ్రమంలో ఆదివారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. చోడవరం సీడీవీఎం సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ముర్రు ముత్యాలునాయుడు కేక్ కట్ చేశారు. వృద్ధాశ్రమ నిర్వాహకురాలు యాళ్ల వెంకటలక్ష్మిని, వృద్ధులను సన్మానించారు. మెజీషియన్ ప్రసాదు, యాంకర్ ఆనంద్ వినోదంతో నవ్వించారు. రాజేశ్, ఫిజికల్ డైరెక్టర్ జి. రాంబాబు, గణేశ్, గణేశ్‌కుమార్, అబ్బాయిరెడ్డి, పనసరెడ్డి పాల్గొన్నారు.

రావికమతం: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ మహేశ్వరరావు తెలిపారు. ఆదివారం కొత్తకోటలో 80 ఏళ్లు నిండిన సీనియర్ ఓటర్లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు విలువ ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రతి ఆరు నెలలకు ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, ఎంపీటీసీ పూడి దేవ, ఉప సర్పంచ్ పందల దేవా, ముఖ్య నాయకులు గుమ్మడు దొరబాబు, గున్నాజీరావు, బేతా పాండు, ఆర్ఐ చిన్నబ్బాయి, వీఆర్వో లక్ష్మి పాల్గొన్నారు.

400 మంది దంపతులతో గాయత్రీ హోమం



మాడుగుల రూరల్: వినాయక ఉత్సవాల్లో భాగంగా కె.జె.పురంలో లక్ష్మీగణపతి గాయత్రీ హోమం నిర్వహించారు. మహాత్మా టాలెంట్ యూత్, సమరతా సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 108 అగ్ని హోమగుండాలు ఏర్పాటు చేశారు. 400 మంది దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమరతా సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ తవ్వా సన్యాసిశెట్టి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు



గుమ్మాళ్లపాడులో కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

రావికమతం: కొత్తకోట, గుమ్మాళ్లపాడు గ్రామాల్లో ఆదివారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేషం ఆకట్టుకున్నాయి. కొత్తకోటలో 30 అడుగుల వినాయక విగ్రహం వద్ద వెంకటేశ్వర భజన మండలి సభ్యులు భజనలు నిర్వహించి కీర్తనలు ఆలపించారు. గుమ్మాళ్లపాడులో పలువురు భక్తులు భవానీమాలధారణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం ఏర్పాటుకుగానూ గ్రామ ప్రదర్శన చేశారు. మహిళలు పసుపునీటి కలశాలతో గ్రామంలో ఊరేగారు.